

కార్యకర్తలను కాపాడుకుంటా

కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. 10లో▸



పెద్దేముల్: మంబాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

న్యూస్‌రీల్

పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగింపు

అనంతగిరి: ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు ఈ నెల 4వ తేదీ వరకు అవకాశం ఉందని జిల్లా ఇంటర్ నోడల్ ఆఫీసర్ ఎస్.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల వినతి మేరకు ఇంటర్ బోర్డు ఈ మేరకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మోదీ పాలనలో పెరిగిన నిరుద్యోగం

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



తాండూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

తాండూరు టౌన్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డితో కలిసి పట్టణంలోని సీతారాంపేట్, గుమస్తా నగర్, వాసవీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే దేశ భవిష్యత్, ఆర్థిక వ్యవస్థ, పేద, మధ్య తరగతి ప్రజలు బాగుపడతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాసాని గెలుపును ఎవరూ ఆపలేరు

ఎమ్మెల్యే కాలె యాదయ్య



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట: చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, ఆయన గెలుపు తథ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నవాబుపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో కొంతమంది బీఆర్ఎస్ నాయకులు డబ్బు, స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని ఆరోపించారు. నిజమైన కార్యకర్తలు పార్టీలోనే ఉన్నారన్నారు. అధికారంలో ఉన్న న్ని రోజులు పనులు చేయించుకున్న స్వార్థపరులు పార్టీ అధికారం కోల్పోగానే కాంగ్రెస్‌లో చేరడం దారుణమన్నారు. కాసాని గెలుపును ఎవరూ ఆపలేరు అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పోలీస్ రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంపీటీసీ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

సాక్షి, రంగారెడ్డిజిల్లా: చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోస్టల్ ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ శశాంక ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నేటి నుంచి ఈనెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు, పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి ఫామ్-12 ద్వారా ఓటువేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించి సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి సంబంధించి అత్తాపూర్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో, చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించి చేవెళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో, పరిగి నియోజకవర్గానికి సంబంధించి పరిగిలోని నం-1 బాలుర ఉన్నత పాఠశాలలో, వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించి వికారాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, తాండూర్ నియోజకవర్గానికి సంబంధించి తాండూరు సాయిపూర్‌లోని నం-1 ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో ఓటర్ ఫెసిలిటీ సెంటర్స్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో దాదాపు 23వేల మంది ఈ ఓటర్ ఫెసిలిటీ సెంటర్స్ ద్వారా ఓటు వేయనున్నారని ఆయన తెలిపారు.

తనిఖీలు ముమ్మరం

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నగదు తరలింపుపై నిఘా

- ఎక్కడికక్కడ వాహనాల తనిఖీ
- ఇప్పటికే భారీగా పట్టుబడిన నగదు
- ఎక్కువ శాతం రోజువారీ లావాదేవీలవే
- జిల్లాలో స్వాధీనం చేసుకున్న నగదు రూ.2,62,96,691
- నమోదైన కేసులు 95



ఇటీవల ధారూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

వికారాబాద్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు తనిఖీలను ము మ్మరం చేశారు. వాహన తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడుతోంది. రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లాలంటే అందుకు సంబంధించిన ధ్రువపత్రాలు విధిగా చూపించాలి. లేకుంటే ఎన్నికల అధికారులు సీజ్ చేస్తున్నారు. కొంత మంది ఎన్నికల నిబంధనలు తెలియక నగదు తరలిస్తుంటే.. మరి కొందరు పోలీసులు, అధికారుల కళ్లు గప్పి తరలించేందుకు ప్రయత్నించి పట్టుబడుతున్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ నగదు తరలింపుపై అధికారులు గట్టి నిఘా పెట్టారు. ఎక్కడికక్కడ, చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే వదులుతున్నారు. పట్టుబడుతున్న నగదులో ఎక్కువ శాతం రోజువారి అవసరాల కోసం తీసుకెళ్తున్న డబ్బే ఎక్కువగా ఉంది. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రధాన పార్టీలు నగదు పంపకాలు ప్రారంభించాయి. ఓటర్లకు కాకుండా మండల, గ్రామ స్థాయి నేతలకు డబ్బు చేరుతోంది. కిందిస్థాయి నేతలను ఓట్ల పండగలో యాక్టివేట్ చేసేందుకు వారికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పంచుతున్నట్లు సమాచారం. అయితే పోలీసుల తనిఖీల్లో నేతల డబ్బులు పట్టుబడిన దాఖలాలు లేవు.

లక్ష్యం నెరవేరేనా?

ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ భావిస్తోంది. ఇందులో భాగంగా నగదు,మద్యం తరలించకుండా ఉండేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోంది.అయితే ఎక్కడా పార్టీలకు చెందిన డబ్బు పట్టుబడిన దాఖలాలు లేవు. దీంతో ఎన్నికల కమిషన్ లక్ష్యం నెరవేరినట్లు కనిపించడం లేదు. ఇప్పటికే అభ్యర్థులు భారీగా ఖర్చు చేస్తున్నారనేది బహిరంగ రహస్యం.చాలా వరకు ఎన్నికల లెక్కల్లోకి రావడం లేదు. నెల రోజులుగా పట్టుబడుతున్న డబ్బులో ఎక్కువగా వ్యాపార లావాదేవాలు,సరుకుల కొనుగోలు, పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు సంబంధించినదే.మరికొన్ని చోట్ల వ్యాపారాల నిర్వహణకు,భూములు విక్రయించగా వచ్చిన డబ్బులే పట్టుబడింది.ఇలా ఎక్కువ శాతం ఎన్నికలకు సంబంధంలేని వారి డబ్బులనే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్ని తనిఖీలు నిర్వహించినా ఎన్నికల్లో ధన ప్రవాహం, మద్యం సరఫరా మాత్రం ఆగడం లేదు. దీంతో ఎన్నికల కమిషన్ లక్ష్యం నెరవేరుతుందా అనే అనుమానం వ్యక్తమవుతోంది.

రూ.2,62,96,691 నగదు స్వాధీనం

ఎన్నికల షెడ్యూల్ విడుదలై మోడల్ కోడ్ అమల్లోకి వచ్చాక పలు చోట్ల నిర్వహించిన తనిఖీల్లో నగదు, మద్యం పట్టుబడుతోంది. జిల్లాలో ఇప్పటి వరకు పోలీసులు, ఇతర శాఖల అధికారులు సంయుక్త తనిఖీల్లో రూ.2,62,96, 691 పట్టుబడింది. ఇందుకు సంబంధించి 95 కేసులు నమోదయ్యాయి. మద్యం సరఫరాకు సంబంధించి 148 కేసులు నమోదుకాగా రూ.10.83 లక్షల విలువ చేసే 3,359 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. గంజాయి రవాణాకు సంబంధించి మూడు కేసులు నమోదుకాగా 4.207 కిలోల గంజాయిని సీజ్ చేశారు. దీని విలువ రూ.లక్ష వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వీటితో పాటు 338 గ్రాముల బంగారం, 5.12 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు.

ఆ పార్టీలను నమ్మి మోసపోవద్దు

కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం

- చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

పెద్దేముల్: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మి మోసపోరాదని, దేవుడి పేరుతో రాజకీయం చేసే పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సూచించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని స్పష్టం చేశారు. గురువారం మండలంలోని మంబాపూర్, కందనెల్లి, పెద్దేముల్ గ్రామాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలు లేవని, డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు కాలేదని ఆరోపించారు. బీజేపీకి 200 సీట్లు రావడం కూడా కష్టమేనన్నారు. ఈ సారి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఎన్నికలు పూర్తి కాగానే రైతు రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తారన్నారు. గతంలో బీఆర్ఎస్‌ను బొంద పెట్టామని, ఇప్పుడు బీజేపీ వంతు వచ్చిందన్నారు. తాండూరు నియోజకవర్గం నుంచి రంజిత్‌రెడ్డికి 25వేల మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, వైస్ ఎంపీపీ మధులత, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, నాయకులు మైపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింలు, రియాజ్, ప్రవీణ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

బంట్వారం: లోక్‌సభ ఎన్నికల్లో తనను గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి కోట్‌పల్లి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే తనను ఆదరించాలని కోరారు. తనను గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మహిళల ఉపాధి కల్పనకు టెక్స్‌టైల్ పార్క్‌లు ఏర్పాటు చేస్తానన్నారు. బీజేపీ నాయ కులు దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆరోపంచారు. పదేళ్ల మోదీ పాలనలో దేశం అథోగతి పాలైందని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ముగియగానే ఆరు గ్యారంటీల తోపాటు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీల పని అయిపోయిందని, వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో పార్టీ కోట్‌పల్లి మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, జెడ్పీటీసీ ధారాసింగ్, నాయకులు పురుషోత్తంరావు, నారాయణరెడ్డి, సునిత, విజయలక్ష్మి, జ్ఞానేశ్వర్, అంజయ్య, బందెయ్య, సంగయ్య స్వామి, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సిబ్బందితో సమావేశమైన కలెక్టర్ నారాయణరెడ్డి

ఓటరు స్లిప్పుల బాధ్యత మీదే

- కలెక్టర్ నారాయణరెడ్డి

అనంతగిరి: ఓటరు స్లిప్పుల పంపిణీ బాధ్యత ఎన్నికల అధికారులదేనని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. గురువారం కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటరు స్లిప్పులు వంద శాతం ఇళ్లకు చేరాలని ఆదేశించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు.

నీటి సమస్య రావొద్దు

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజూ మిషన్ భగీరథ నీరు వచ్చేలా చూడాలన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. బోరు బావులు, పంపుసెట్లు చెడిపోతే వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందశాతం పనులు కల్పించాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశంలో నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. ఉదయమే పనులకు వచ్చి మధ్యాహ్నం 12గంటల లోపు ఇళ్లకు చేరుకునేలా చూడాలని ఆదేశించారు. అనంతరం గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ శ్రీనివాస్, డీపీఓ జయసుధ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లాకు అదనంగా వచ్చిన 2వేల ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ గురువారంతో ముగిసింది. వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రెండో రోజు కొనసాగుతున్న ఈ ప్రక్రియను కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాలెట్ యూనిట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించినట్లు తెలిపారు. త్వరలో వీటిని అవసరం ఉన్న నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈడీఎం మహమూద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీరామ్, మహిపాల్, వినోద్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- మాజీ సీఎం కేసీఆర్‌పై బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు పన్నాయి
- మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి



యాలాల: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ధారూరు/యాలాల: హామీల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. గురువారం ధారూరులోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. హరిదాస్‌పల్లిలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందే తప్ప ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి మాజీ సీఎం కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ ప్రజల్లో తిరిగితే ఆ రెండు పార్టీలకు డిపాజిట్లు కూడా రావని గ్రహించి ప్రచారాన్ని అడ్డుకున్నాయని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళల గురించి హీనంగా మాట్లాడుతున్నారని పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. సీఎం బీజేపీకి మద్దతు ఇస్తున్నారని, ఇందుకు నిదర్శనం బహిరంగ సభలో ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చాలా మంచోడని చెప్పారని గుర్తు చేశారు. అంటే మీ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మంచోడు కాదా అని ఆమె ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని, అందులో 5 రిజర్వుడు కాగా మిగిలిన 12 సీట్లలో ఆరింటిని కేసీఆర్ బీసీలకు ఇచ్చారని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించేది బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది బీజేపీకి పనిచేస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మేం గెలుస్తున్నాం కాబట్టే ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చారు.

గ్యారంటీలు ఏమయ్యాయి: మాజీ ఎమ్మెల్యే ఆనంద్

అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన పార్టీకి ప్రస్తుత ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.

ఆశీర్వదించండి అండగా ఉంటా: కాసాని

ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కోరారు. ప్రజాసేవే లక్ష్యమని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సబితారెడ్డి తనయుడు కార్తీక్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, బాలునాయక్, వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, రాజుగుప్తా, రాములు, అంజయ్య, దేవేందర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల సీటును కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దాం

యాలాల: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ సీటును కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని ఎమ్మెల్యే సబితారెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీనారాయణపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ నాయకులు కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. రంజిత్‌రెడ్డికి కేసీఆర్ రాజకీయ భిక్ష పెడితే పార్టీ వీడి నమ్మకద్రోహం చేశారని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, రాష్ట్ర నాయకుడు శ్రీశైల్‌రెడ్డి, గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ ప్రమోదిని, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అప్పులపాలు

- ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



బాస్‌పల్లి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

పరిగి: బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి సమర్థవంతంగా పాలన కొనసాగిస్తోందని పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 6న తాండూరులో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే సభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పేదల పార్టీని అని అన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందేలా చూస్తామన్నారు. పదేళ్ల మోదీ పాలనలో పేదలకు చేసిందేమీ లేదన్నారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డికి పరిగి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కృష్ణ, మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

దోమ: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బాస్‌పల్లి, దొంగ ఎన్కేపల్లి, గూడూర్, శివారెడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రంజిత్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాస్‌పల్లి మాజీ సర్పంచ్ అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



అనితారెడ్డి, కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

‘ఇండియా’కే మెజార్టీ స్థానాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

మహేశ్వరం: దేశంలో మెజార్టీ ఎంపీ స్థానాలను ఇండియా కూటమి కైవసం చేసుకుంటుందని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని సుభాన్‌పూర్‌కి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం అనితారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమె మాట్లాడుతూ... దేశంలో పదేళ్ల బీజేపీ పాలన పట్ల ప్రజలు విసుగుచెందారన్నారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి బీజేపీ ఓట్లను దండుకుంటోందన్నారు. బీజేపీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుంచి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో మాజీ సర్పంచ్ సుగుణమ్మ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ బాలమ్మ, మాజీ ఉప సర్పంచ్ హన్మంత్, నాయకులు రంజిత్ కుమార్, సాయిరెడ్డి, జగన్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, రాజు, కిషన్ సింగ్, మల్లేశ్, జగదీష్, రవి, రామచంద్రయ్య, కృష్ణగౌడ్, అయిలయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ నాయకుడు చిగురింత నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు ఇజ్రాయెల్, రఘుపతి, కుమార్ యాదవ్, హన్మంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటింగ్‌కు అధికారులు శ్రద్ధచూపాలి

అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాహుల్‌శర్మ

అనంతగిరి: పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు పనిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ సూచించారు. గురువారం ఆయన వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్న పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రాహుల్‌శర్మ మాట్లాడుతూ.. మే 3 నుంచి హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేకున్న ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెక్టోరల్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటరిన్నింగ్, బూత్ స్థాయి అధికారులు, తహసీల్దారుల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సాజిదా బేగం, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

అనంతగిరి: సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు గురువారం కలెక్టర్ నారాయణ రెడ్డిని కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రం అందజేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందించే టీహెచ్‌ఆర్(వంట సరుకులు)లు ఇంటికే పంపించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లలో కనీస వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భారతి, వనజ, లక్ష్మి, విజయలక్ష్మి, అండాలు, స్వరూప, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మైపాల్, సుదర్శన్ తదితరులున్నారు.

గూడ్సురైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

అనంతగిరి: పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే ఎస్‌ఐ శంకరయ్య తెలిపిన ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించిగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి వద్ద వికారాబాద్ నుంచి బీదర్‌కు రైలు ప్రయాణం చేసిన టికెట్ లభించింది. కేసు నమోదు చేసి మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వాస్పత్రి మార్చురీ కి తరలించారు. తెలిసిన వారు 989355134 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఎలక్ట్రిక్ ఆటోలు ఎక్కడ..?

- రెండేళ్లపాటు కార్యాలయానికే పరిమితం
- చెత్త సేకరించకుండానే మాయమైన వాహనాలు



తాండూరు మున్సిపల్ కార్యాలయం

తాండూరు: మున్సిపాలిటీలో లక్షల విలువ చేసే ఆటోలు కనుమరుగయ్యాయి. చెత్త వాహనాలు చోరీకి గురయ్యాయా.. లేక మున్సిపల్ అధికారుల కనుసన్నల్లోనే మాయం చేశారా అనేది చర్చనీయాంశమైంది. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు వాతావరణంలో కాలుష్యం తగ్గించేందుకు సుమారు రూ.30లక్షలు వెచ్చించి ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను మున్సిపాలిటీకి అప్పగించింది. ఈ వాహనాలు చెత్త సేకరించేందుకు రోడ్డెక్కకుండానే కనుమరుగయ్యాయి. గతంలో ఉన్న ఏడు పాత ఆటోలు సైతం మాయమయ్యాయి. వాటిని ఎవరైనా చోరీ చేశారా.. లేదా మున్సిపల్ అధికారులే మాయం చేశారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో మున్సిపల్ అధికారుల్లో వణుకు మొదలైంది.

16 ఆటోలు ఆరు ట్రాక్టర్లు..

తాండూరును మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా అధ్వానంగా మారింది. మూడేళ్లుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేకపోవడం.. 2021లో అప్పటి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చొరవతో రూ.70లక్షలు వెచ్చించి 18 ఆటోలు కొనుగోలు చేశారు. గత ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్, మిగిలిన అధికారులు వాటిని చెత్త సేకరణకు వినియోగించుకుంటా రెండేళ్ల పాటు కార్యాలయానికే పరిమితం చేశారు. ఆ ఆటోల సామగ్రి, బ్యాటరీలు, టైర్లు చోరీకి గురయ్యాయి. రెండేళ్ల క్రితం కొనుగోలు చేసిన 16 ఆటోలు, పాతవి 18 ఉన్నాయి. వీటితో పాటుగా పది ట్రాక్టర్లుండాలి. ప్రస్తుతం మున్సిపాలిటీలో మాత్రం 16 ఆటోలు, ఆరు ట్రాక్టర్లతోనే చెత్త సేకరణ కొనసాగుతోంది. మిగిలిన ఆటోలు మాత్రం కంటికి కనిపిస్తలేవు.



మున్సిపల్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రిక్ ఆటో(ఫైల్)

కౌన్సిల్‌లో ప్రస్తావించా



ఛిత్త ఆటోల్లో చెత్త సేకరణ చేయలేదు. వాటిలో కొన్ని ఆటోలు కనిపించలేదు. పాత ఆటోలు, ట్రాక్టర్లు సైతం కనుమరుగయ్యాయి. ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటోలు సైతం రోడ్డెక్కకుండానే మాయమయ్యాయి. ఇదే విషయం ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులను ప్రశ్నించా. వాహనాలపై మాత్రం అధికారలుఉ ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

– ఆసీఫ్, కౌన్సిలర్, తాండూరు

విచారణ చేపడుతాం



తాండూరు మున్సిపాలిటికి ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటోలున్నాయనే విషయం తన దృష్టికి రాలేదు. తాను ఇటీవలే కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించాను. దశాబ్దకాలంగా చెత్త సేకరణకు వాహనాలు ఎన్ని కొనుగోలు చేశారనే విషయమై విచారణ చేపడతా. మున్సిపల్ ఆస్తులను చోరీ చేసినట్లు తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకొంటాం.

– విక్రమ్‌సింహా రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తాండూరు

రేపు హోం ఓటింగ్

- నాలుగు రూట్లలో ఓటు వేయనున్న 41 మంది ఓటర్లు
- ఏఆర్‌ఓ శ్రీనివాస రావు



మాట్లాడుతున్న ఏఆర్‌ఓ శ్రీనివాస్‌రావు

తాండూరు టౌన్: పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం శనివారం వారి ఇంటి వద్దకే వెళ్లి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఆయన తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఆర్‌ఓ మాట్లాడుతూ.. హోం ఓటింగ్ కోసం నియోజకవర్గ పరిధిలో 16 మంది వృద్ధ ఓటర్లు, 25 మంది దివ్యాంగ ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరి కోసం రేపు నాలుగు రూట్లలో ఎన్నికల సిబ్బంది, పోలీసులు బస్సులో వెళ్లి వారిచేత ఓటు వేయించనున్నట్లు చెప్పారు. రూట్ నంబర్–1 పెద్దేముల్ మండల పరిధిలోని గిర్మాపూర్ నుంచి నాగులపల్లి వరకు ఉన్న ఎనిమిది మంది ఓటర్లు, రూట్ నంబర్–2 తాండూరు పట్టణ పరిధిలోని వీవీహెచ్ నుంచి మల్‌రెడ్డిపల్లి వరకు ఉన్న 15 మంది ఓటర్లు, రూట్ నెంబర్–3 యాలాల మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ నుంచి బెన్నూర్ వరకు ఉన్న ఎనిమిది మంది ఓటర్లు, రూట్ నెంబర్–4 బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ నుంచి దామర్‌చేడ్ వరకు 10 మంది మొత్తం 41 మంది ఓటర్లు హోం ఓటు హక్కు సౌకర్యాన్ని వినియోగించుకుంటారన్నారు. ప్రజలు ఓటింగ్ సిబ్బందికి సహకరించాలని ఏఆర్‌ఓ కోరారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్పీ

అనంతగిరి: బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పోలీస్ కానిస్టేబుల్ వెంకటేశం కుటుంబ సభ్యులకు జిల్లా కోఆపరేటివ్ సొసైటీ తరుపు రూ.30వేల చెక్కును గురువారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవీందర్‌రెడ్డి, జిల్లా పోలీసు ప్రెసిడెంట్ అశోక్, కోఆపరేటివ్ ఎస్‌ఐ ఫయాజ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా

- ఎవరూ ఆందోళన చెందొద్దు
- మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్: బీఆర్‌ఎస్ నుంచి కొంతమంది ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారని అయితే ఎంతమంది వెళ్లానా భయడాల్సిన అవసరం లేదని మీకు నేను అండగా ఉంటానంటూ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కార్యకర్తలకు భరోసానిచ్చారు. గురువారం ఆయన మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలో ఓ ఫాంహౌస్‌లో పార్టీ ముఖ్యకార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో కొంత మంది కార్యకర్తలు మాట్లాడుతూ ఇన్ని రోజులు పార్టీలో పదువులు అనుభవించి ఇప్పుడు పార్టీకి ద్రోహం చేసి ఇతర పార్టీలోకి వెళ్తున్నారని మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. ఇందుకు నరేందర్‌రెడ్డి స్పందిస్తూ పార్టీ నుంచి ఎంత మంది వెళ్లినా కొత్త కార్యకర్తలను తయారు చేసుకుందామని రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేలా పార్టీకి కృషి చేద్దామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మన్నెశ్రీనివాస్‌రెడ్డి గెలుపునకు శక్తి వంచేన లేకుండా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హమీలు ఏవీ నెరవేర్చలేదని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు నర్సప్ప, భగవంతు, రమేశ్, సున్నపు వెంకటప్ప, షీకీరప్ప తదితరులున్నారు.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత



రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

తాండూరు టౌన్: విశాఖపట్నం నుంచి ముంబాయి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఐదు కిలోల గంజాయిని గురువారం రైల్వే పోలీసులు పట్టుకున్నారు. వికారాబాద్ రైల్వే ఎస్సై శంకరయ్య, తాండూరు సిబ్బందితో కలిసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు చేపట్టగా ఎస్–4 కోచ్‌లో అనుమానాస్పద బ్యాగ్ లభించింది. అందులో ఐదు కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. బ్యాగ్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే సీఐ వెంకటరత్నం తెలిపారు.

గొర్రెల మందపై వీధికుక్కల దాడి

పది జీవాలు మృత్యువాత

కద్తాల్: మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలో వీధి కుక్కల దాడిలో 10 గొర్రె పిల్లలు మృతి చెందాయి. బాధితుడు కావేటి పెద్దయ్య తెలిపిన ప్రకారం.. రోజు మాదిరిగానే గురువారం రాత్రి గొర్రెలను మందలో ఉంచి ఇంటికెళ్లాడు. తిరిగి వచ్చే వరకు వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయడంతో పది గొర్రె పిల్లలు మృతి చెందాయని బాధితుడు వాపోయాడు. గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్న పెద్దయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని ముద్వీన్ గ్రామస్తులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోండి

డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్



కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీపీఎం శ్రీనివాస్

దోమ: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ సూచించారు. గురువారం ఆయన మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీరైతు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఏ గ్రేడ్ ధర రూ.2,203 ప్రకటించగా, బి గ్రేడ్ ధర రూ.2,183 ప్రకటించిందని చెప్పారు. ప్రతీ రైతు పండించిన ధాన్యానికి 15 శాతం తేమ ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ సుజ్ఞాని, వీఓఏ ఆరిఫా బేగం, మహిళా సంఘం సభ్యురాలు, వసీం బేగం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మీటింగ్‌లో అపశ్రుతి



చికిత్స పొందుతున్న మల్లయ్య

ధారూరు: ధారూరులో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ మీటింగ్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. సమావేశం అనంతరం భోజనానికి వెళ్లిన కుక్కింద గ్రామానికి చెందిన మల్లయ్య పట్టు తప్పి కూర వండుతున్న పాత్రలో పడ్డాడు. దీంతో అతని కాళ్లు, చేతులు, నడుము భాగం కాలిపోయింది. వెంటనే అతనిని 108 వాహనంలో వికారాబాద్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. బాధితుడిని ఆదుకోవాలని పార్టీ నాయకులు కోరారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

నందిగామ: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ శివారు అంచుకుంట చెరువులో గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ గోపాల కృష్ణ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని వీర్లపల్లి గ్రామానికి చెందిన చిందం విఠల్(50) చేపలు పట్టేందుకు వెళ్లాడు. లోతైన ప్రదేశంలోకి వెళ్లడంతో ఊపిరాడక గుంతోలోనే మునిగిపోయాడు. గమనించిన గొర్రెల కాపరులు స్థానికుల సాయంతో కాపాడేందుకు యత్నించగా అప్పడికే మృతిచెందాడు. భార్య ఊర్మిల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు.

అధికారి సస్పెండ్.. ఆగిన రిజిస్ట్రేషన్లు

- వారం రోజులుగా ఇబ్బంది పడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో వెలవెలబోతున్న కార్యాలయం

కొందుర్గు: కొందుర్గు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారం రోజులుగా భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు నిర్వహించే డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్యను ఉన్నాధికారులు ఏప్రిల్ 26న సస్పెండ్ చేశారు. నాటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో భూముల రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్‌చేసుకున్న రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. సాధారణంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లేదా డిప్యూటీ తహసీల్దార్‌లలో ఎవరైనా ఒకరు భూములు రిజిస్ట్రేషన్ చేసేందుకు లాగిన్ సదుపాయం ఉంటుంది. వీరిద్దరిలో ఎవరైనా సెలవులో ఉంటే మరొకరికి లాగిన్ చేసే అవకాశం ఉంటుంది. లాగిన్ మార్పిడి చేసే అధికారం కలెక్టర్‌కు ఉంటుంది. అయితే డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్యను సస్పెండ్ చేసి వారం గడుస్తున్నా నేటికి లాగిన్ మార్పు కాకపోవడంతో కొందుర్గులో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. ఉన్నతాధికారులు స్పందించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి

డీఐ రామిరెడ్డి



పోలీసుల కవాతు

షాద్‌నగర్‌రూరల్: ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్(డీఐ) రామిరెడ్డి సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను దృష్ట్యా గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చింతగూడ, బూర్గుల, మొగిలిగిద్ద, ఫరూఖ్‌నగర్ గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్(కవాతు)ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐ రామిరెడ్డి మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు, ఓటు హక్కు వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణ సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛగా, శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భరోసాను కలిప్తామన్నారు. ఓటు హక్కు వినియోగానికి భంగం కలిగించినా, ఎన్నికల నిర్వహణకు ఇబ్బందులు కల్పించిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రతాప్‌లింగం, ఎస్‌ఐలు శరత్‌కుమార్, నయీమొద్దీన్, ఏఎస్‌ఐలు వెంకటేశ్, రాంచందర్, నర్సింహనాయక్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

పహాడీషరీఫ్: గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఉస్మాన్‌నగర్ బుర్హాన్‌ఖాన్ కుంట చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం తేలియాడుతుండడాన్ని గమనించిన స్థానికులు డయల్ 100కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉంది. ఒంటిపై నలుపు రంగు వస్త్రాలు ధరించి ఉన్నాయి. చేతికి నలుపు రంగు దారాలున్నాయి. మృతురాలి వయసు దాదాపు 30–40 ఏళ్ల వయసు ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదావశాత్తు చెరువులో పడిందా...? ఇతర కారణాలున్నాయా...? అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహం కుళ్లిన స్థితిని బట్టి మూడు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతురాలి సంబంధీకులెవరైనా ఉంటే బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపారు.

బీజేపీకి 400కు పైగా సీట్లు

కేంద్ర మాజీ మంత్రి నారాయణలాల్ పంచారియా

- ముమ్మరంగా బీజేపీ నేతల ప్రచారం

మొయినాబాద్ రూరల్: దేశంలో భారతీయ జనతా పార్టీకి 400కు పైగా సీట్లు వస్తాయని రాజ్యసభ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి నారాయణలాల్ పంచారియా జోస్యం చెప్పారు. గురువారం మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రిజర్వేషన్లపై అబద్ధాలు, అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని అయితే ప్రజలు వారి మాటలను నమ్మే స్థితిలో లేరన్నారు. మూడవసారి నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మాధవరెడ్డి, రాజుగౌడ్, మండల ఉపాధ్యక్షుడు యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి రవి తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపర్చండి

కందుకూరు: చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరిచాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి కోరారు. మండల పరిధిలోని కొత్తగూడలో గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మరోసారి బీజేపీ కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అప్పుడే దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందన్నారు. తదుపరి ఉపాధి కూలీలతో మాట్లాడారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి కొండాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, హన్మంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల, మంఖాల్, తుక్కుగూడ, సర్దార్‌నగర్ తదితర గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి కొండా విశేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.